# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | బుధవారం, 04- సెప్టెంబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 37 | పేజీలు 08 | వెల : 6/-


# పడకేసిన పారిశుద్ధ్యం

- రోజుల తరబడి చెత్తను తరలించకపోవడంతో చెత్త కుప్పల నుండి దుర్వాసన
- డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి అంటు వ్యాధులు ప్రభలేందుకు ఆస్కారం
- తక్షణమే చెత్త కుప్పలను తరలించాలంటూ కాలనీ వాసుల విజ్ఞప్తి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కొన్ని కాలనీల్లో చెత్తను రోజుల తరబడి తరలించకపోవడంతో చెత్త పేరుకుపోయి చెత్త కుప్పలు గుట్టలను తలపిస్తూ అంటువ్యాధులు ప్రభలేందుకు కారణం అవుతున్నాయని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ కుంట్లూరు వెళ్లే రోడ్డు ప్రక్కన సమీప కాలనీ వాసులు చెత్తను తీసుకువచ్చి రోడ్డు ప్రక్కన వేస్తుండడంతో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చెత్త కుప్పల నుండి తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ దోమలకు ఆవాసంగా మారుతుంది. అసలే వర్షాకాలం కావడంతో అంటువ్యాధులు ప్రబలి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధుల బారిన ప్రజలు పడి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్న ప్రస్తుత తరుణంలో రోడ్లపై పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి కాలనీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు కాలనీవాసులు చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త బండికి వేసేలా జిహెచ్ఎంసి సిబ్బంది అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారంటూ కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ కళ్ళముందే కాలనీలోని కొందరు చెత్తను తీసుకువచ్చి రోడ్డు ప్రక్కన వేస్తున్నారని చెత్తను ఇలా తీసుకువచ్చి వేయొద్దని చెబితే మేము ఒక్కరమే చెత్తను వేస్తున్నామా మిగతావారు వేయడం లేదా అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ చెత్తను వేసి వెళ్ళిపోతున్నారంటూ, కాలనీలో నివసించే ప్రతి ఒక్కరు చెత్తను చెత్త బండికి వేసేలా చర్యలు చేపడితే సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని కాలనీలోని నివసించే ఓ వ్యక్తి అన్నారు. ఇంటిలో మిగిలిపోయిన ఆహార పదార్థాలను ప్లాస్టిక్ కవర్లు చుట్టి రోడ్డు పక్కన వేయడంతో వీధి కుక్కలు అక్కడకు చేరి ప్లాస్టిక్ కవర్లను చింపి రోడ్డు పైకి వేయడంతో ఈ మార్గంలో రాకపోకలు

మిగతా 7లో..







# రాష్ట్రమంతా హైడ్రా

**నాలాలు, చెరువులను ఆక్రమిస్తే కూల్చుడే.. అప్పగిస్తే సరే, లేదంటే చర్యలు**

- హైదరాబాద్ హైడ్రా తరహాలో జిల్లాల్లో కమిటీలు
- చెరువుల్లో ఆక్రమణలు తొలగిస్తాం
- ఆక్రమణల తొలగింపునకు పక్కా ప్రణాళిక
- జిల్లా కలెక్టర్లు ప్రత్యేక వ్యవస్థ రూపొందించుకోవాలి
- ప్రకృతి విపత్తులపై బ్లూ బుక్ తయారు చేసుకోవాలి
- మున్నేరు రిటైనింగ్ వాల్ ఎత్తు పెంపుపై సమీక్షిస్తాం
- మహబూబాబాద్ జిల్లాలో రేవంత్ పర్యటన
- మంత్రులు, అధికారులతో సమీక్ష



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రకృతిని చెర బడితే అది ప్రకోపిస్తుందని.. ప్రకృతి ప్రకోపంతోనే ఉత్తరా ఖండ్‌లోనైనా, మన రాష్ట్రం లో నైనా విపత్తులు సంభవిస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భారీ వర్షాల సమయంలో వరదలు సంభవించి కాలనీలకు కాలనీలే మునిగి పోవడానికి కారణం చెరువులు, నాలాల ఆక్రమణే కారణమన్నారు. హైడ్రాను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిం చాలనే డిమాండ్ వస్తోం దని, దీనికి ఎక్కడికక్కడ కార్యాచరణ రూపొం దించుకోవాలని జిల్లా కలెక్టర్లకు, అధి కారులకు ముఖ్యమంత్రి సూచిం చారు. రాష్ట్రవ్యాప్తంగా చెరువుల్లో ఆక్ర మణ తొలగింపును ప్రాధాన్యంగా పెట్టు కున్నామని, చెరువులు, నాలాల ఆక్రమ ణలో ఎంతటి వారున్నా తొలగింపునకు వెనుకాడ బోమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ముందుగా చెరువులు, నాలాల ఆక్రమణపై నివేదిక రూపొందించు కోవాలని, ఏవైనా కోర్టు కేసులు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ రాంనగర్‌లో ఒక నాలాపై ఆక్రమణలు తొలగించడం వల్ల ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చేయగలి గామని ముఖ్య మంత్రి ఉదహరించారు.

ఖమ్మంలో మంత్రి పొంగులేటి నివాసంలో మంగళ వారం విలేకరులతో ఇష్టాగోష్టిలో, మహ బూబాబాద్ జిల్లా సమీక్షలో ఈ విషయాలను ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆకేరు వాగు పొంగడంతో కారు కొట్టుకు పోయి యువ శాస్త్రవేత్త నూనావత్ అశ్వినీ, ఆమె తండ్రి మోతీలాల్ మృతిచెందిన విషయం విదితమే. మంగళవారం ఉదయం ఖమ్మం నుంచి నేరుగా సింగరేణి మండలం గంగారాం తండాలోని అశ్వినీ ఇంటికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేరుకున్నారు. అశ్వినీ, మోతీలాల్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అశ్వినీ తల్లి నేజీ, ఆమె కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి పరామర్శించి ఓదార్చారు. అశ్వినీ అన్న అశోక్‌కు ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చే అవకాశాన్ని పరిశీలిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆ కుటుంబానికి ఇల్లు లేకపోవడంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

**ఆకేరు ప్రవాహం శాస్త్రీయ సర్వే చేపడతాం**

మిగతా 7లో..

# ప్రతిపక్షంపై దాడి ప్రజాపాలనా?

- వాతావరణశాఖ హెచ్చరించినా పట్టించుకోకే ప్రాణ, ఆస్తి నష్టం
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారమివ్వాలి
- ఖమ్మంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో హరీశ్‌రావు
- ప్రజలతోనే మీకు బుద్ధి చెప్పిస్తం: జగదీశ్‌రెడ్డి
- దాడిచేసిన నిందితులను అరెస్ట్ చేయాలి: పువ్వాడ
- బాధితులకు బీఆర్ఎస్ సాయం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వాతావరణశాఖ హెచ్చరించినా ప్రజలను ముందస్తుగా అలర్ట్ చేయడంలో, సహాయం అందించడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే పెద్దఎత్తున ప్రాణ, ఆస్తినష్టం జరిగిందని ఆరోపించారు. వరద తగ్గి 48 గంటలైనా నేటికీ కరెంట్ సరఫరా లేదని, పసిపిల్లలకు పాలు కూడా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో 9 మందిని గెలిపిస్తే కనీసం తొమ్మిది మందిని కాపాడలేకపోయారని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి వ్యంగ్యం ఎకువ, పనితనం తకువ అని ఎద్దేవా చేశారు. మృతుల సంఖ్యను కూడా కాంగ్రెస్ సర్కారు తక్కువ చూపుతున్నదని, భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా 30 మంది చనిపోతే, 16 మంది మాత్రమే చనిపోయారని చెప్తున్నదని మండిపడ్డారు. మృతుల వివరాలు తమ వద్ద ఉన్నాయని, వారి కుటుంబాలకు రూ. 25 లక్షలు, వరదలో పూర్తిగా మునిగిన ఇండ్లకు తక్షణమే రూ. 2 లక్షలు సాయం చేయాలని, పొలాల్లో ఇసుక మేటలు వేసిన రైతులకు రూ. 50 వేల సాయం అందించాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో బీఆర్ఎస్ ప్రతినిధులు మాజీ మంత్రులు హరీశ్‌రావు, పువ్వాడ అజయ్, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్‌రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామా నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్యేలు వివేక్‌గౌడ్, కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఇతర నేతలు పర్యటించారు. అనంతరం ఖమ్మంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ తరఫున వరద బాధితులకు ఇతోధికంగా సహాయం అందిస్తామని చెప్పారు. బుధవారం నుంచి లారీల్లో వరద ప్రభావిత ప్రాంతాలకు

మిగతా 7లో..

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్...

**10 మంది మావోయిస్టులు మృతి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దంతెవాడలో మరోసారి కాల్పుల ఘటన చోటుచేసుకుంది. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులకు ఒక్కసారిగా నక్సల్స్ ఎదురు పడటంతో ఇరు వర్గాల మధ్య భీకరకాల్పులు చోటుచేసుకున్నట్లు సమాచారం. ఈ కాల్పుల్లో 10 మందికి పైగా మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహించిన ప్రాంతాల్లో ముందస్తు సమాచారంతోనే మావోయిస్టులు కూడా ఎదురుదాడికి దిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటన పురంగెల్ అటవీ ప్రాంతంలో చోటుచేసుకున్నట్లు పోలీసు అధికారులు ధృవీకరించారు. సుమారు రెండు గంటల పాటు కాల్పులు చోటుచేసుకున్నట్లు తెలుస్తుండగా.. మావోలకు గట్టి ఎదురుదెబ్బ తగలడంతో మరికొందరు తప్పించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వారికోసం గాలింపు చర్యలు




- చైర్మెన్ సహా ముగ్గురు సభ్యులకు చోటు
- రెండేండ్లపాటు పదవీకాలం
- నాణ్యమైన విద్య అందించడం కోసం రోడ్‌మ్యాప్
- సమగ్ర విద్యావిధానం రూపకల్పన
- మార్గదర్శకాలు విడుదల

# తెలంగాణ విద్యాకమిషన్ ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ విద్యాకమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం మంగళవారం జీవోనెంబర్ 27 ద్వారా మార్గదర్శకాలను విడుదల చేశారు. చైర్మెన్ సహా ముగ్గురు సభ్యులు ఈ కమిషన్‌లో ఉంటారని స్పష్టం చేశారు. వారి పదవీకాలం రెండేండ్లపాటు ఉంటుందని వివరించారు. విద్యాశాఖ విభాగాధిపతి స్థాయి అధికారి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారని తెలిపారు. కమిషన్ కార్యకలాపాలను పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. ప్రీ ప్రైమరీ విద్య నుంచి ఉన్నత విద్య వరకు విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టేలా నిర్ణయాలుంటాయని తెలిపారు. అన్ని స్థాయిల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని ప్రకటించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య దొరకడం లేదని పేర్కొన్నారు. నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (న్యాస్-2021) ప్రకారం ప్రాథమిక విద్యలో, పలు పబ్లికేషన్లు, పరిశోధనల ప్రకారం విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు అభ్యసనా సామర్థ్యం పడిపోతున్నదని వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం కోసం రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయాలని సూచించారు. విద్యారంగంలో సంస్కరణలు తేవాలని తెలిపారు. బోధనా పద్ధతుల్లో మార్పులు రావాలని పేర్కొన్నారు. అభ్యసనా సామర్థ్యాన్ని పెంపొందించాలనీ, నిరంతర పర్యవేక్షణ ఉండాలని కోరారు. మౌలిక వసతులను కల్పించాలని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా విద్యారంగంలో మార్పులు తేవాలని పేర్కొన్నారు. తెలంగాణ విద్యా కమిషన్ సమగ్ర విద్యావిధానాన్ని రూపొందించాలని సూచించారు. ప్రీప్రైమరీ నుంచి విశ్వవిద్యాలయాలు, సాంకేతిక విద్య వరకు అన్ని అంశాలూ అందులో ఉండాలని వివరించారు. క్రియాశీలకమైన విధానాన్ని తయారు చేయాలని కోరారు. అధ్యయనం, వినూత్న ఆలోచనలు, సంప్రదింపులతో మార్గదర్శకాలు, విధానాలు రూపొందించాలని సూచించారు. ప్రీప్రైమరీ స్కూళ్లలో సార్వజనీన

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
04-09-2024


## నిర్దేశించిన లక్ష్యాలను గడువులో పూర్తి చేయాలి



**ఇందిరా మహిళాశక్తి పట్ల నిర్లక్ష్యం తగదు**

**సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరా మహిళాశక్తి కార్యక్రమాలన్నీ నిర్దేశించిన గడువులోగా పూర్తిచేయాలని వర్ధన్నపేట డిఆర్డిఏ-సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య అన్నారు. మంగళవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గ్రామైక్య సంఘాల వివోఏలకు క్లస్టర్ లెవెల్ రివ్యూ మీటింగ్ ను నిర్వహించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలలో భాగమైన పెరటి కోళ్లు, పాడి గేదలు, మదర్ యూనిట్ (పౌల్ట్రీ ఫామ్), మైక్రో ఎంటర్ప్రైజెస్, మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేయుటకు అర్హత, ఆసక్తిగల లబ్ధిదారులను గుర్తించాలని తెలిపారు. అర్హులందరికీ సకాలంలో బ్యాంకు, స్త్రీ నిధి, సిఐఎఫ్ ద్వారా రుణాలు ఇప్పించి, గ్రౌండింగ్ పూర్తి చేయాలని సూచించారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కేటాయించిన టార్గెట్లను సెప్టెంబర్ 10వ తేది లోపు పూర్తి చేయాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో ఉప్పరపల్లి వివో ప్రతినిధులు కట్ట రజిత, దాడి భవాని, వడి సంధ్య, ఇల్లంద, కడారిగూడెం ఉప్పరపల్లి, వివోఏలు తక్కలపల్లి శోభ, ఆకుల స్రవంతి, రమ్య, కత్తి, స్రవంతి, రమ, మమత తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు కథలపై ఆసక్తిని పెంచాలి



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

సెప్టెంబర్ పోషణ మహా సందర్భంగా ఉర్సు సెక్టార్ ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు పర్యవేక్షకురాలు బత్తిని రమాదేవి 32 డివిజన్ ఎస్ఆర్ఆర్ తోట2 బీరన్నకుంట అంగన్వాడి కేంద్రంలో హాజరై, చిన్నారులకు కథలపై ఆసక్తిని కలిగించేలా హావభావాలు, వాయిస్ మాడ్యులేషన్లో చదివి వినిపించారు. పిల్లలకు కథలు చెప్పడం వల్ల భాషా పరిజ్ఞానం, ఏకాగ్రత, మేథో శక్తి, భావోద్వేగాలు కలుగుతాయి. కథలోని నీతిని గ్రహించేలా పెద్దలు చెప్పాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, ఆయా పద్మ, ఎఎల్ఎంసీ కమిటీ సభ్యులు అశ్విని, శైలజ, లక్ష్మీ, వరలక్ష్మి, యాకమ్మ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రేసులో జక్కిడి చంద్రారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు



సంస్థాన్ నారాయణ పురం మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేసులో జక్కిడి చంద్రారెడ్డి. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు సేవలందిస్తూ,పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తూ, మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలను,పార్టీ బలో పేతానికి తన వంతు శక్తిని ఉపయోగిస్తూ పార్టీ ముందుకు బలోపేతం చేస్తున్నటు వంటి వ్యక్తి చంద్రారెడ్డి. ఈ కార్యక్రమంలో కార్యకర్త, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ ప్రభుత్వంలో నైనా మా భాదలు తీరేనా సారూ

**గతపాలకుల నిర్లక్ష్యం మే మా ఊరికి శాపం**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతారాజు వెంకన్న)



తుంగతుర్తి మండల పరిధిలోని కేశపురం గ్రామం ఈ బంధం దాటితేనే ఇంటికి లేకపోతె వెనక్కి వెళ్ళవలిసిన పరిస్థితి దాపురించిదని గ్రామప్రజల ఆవేదన.. తుంగతుర్తి మండల పరిధిలోని కేశవాపురం గ్రామానికి వెళ్లే ముందు వర్షాకాలంలో ఈ బంధాన్ని దాటి వెళ్లాలంటే ఒకరికి ఒకరు తోడు లేనిది వెళ్లే పరిస్థితి లేదు రెండు రోజుల కురుస్తున్న భారీ వర్షాల కారణం గా, భారీగా రుద్రమ చెరువు నుండి ఈ గ్రామం బంధం నుండి వరద నీరు ప్రవహిస్తుంది,ఈ గ్రామానికి వెళ్లే ముందు ఈ కల్వర్టు ఎత్తు లేక గ్రామ ప్రజల ఇబ్బందులు పడుతున్నారు. ఊరి వాళ్లు ఈ గ్రామానికి చేరాలంటే ఈ బంధం దాటకపోతే అంతే సంగతులు గత వానాకాలం పోయిన సంవత్సరం కూడా ఈ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి కొట్టుకపోవడం జరిగింది, గత పది సంవత్సరాల నుండి ఈ గ్రామానికి భారీ వర్షాలు వచ్చినప్పుడు ఈ బంధం దాటితేనే కేశవపురం గ్రామం వస్తుంది. ఆ గ్రామస్తులు ఎన్నోసార్లు జిల్లా అధికారులకు మొరపెట్టుకొని ప్రజాప్రతినిధులకు గ్రామ ప్రజలంతా మెమోరాండాలి ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఈ బంధానికి డ్యాం కట్టలేకపోయారు ఈరోజు గ్రామానికి చెందిన ఒక పెద్ద మనిషి నీ గ్రామంలోకి చేర్చుడానికి ఈ బంధము నుండి వాగులో పదిమంది సహాయంతో ఆ వృద్ధున్ని బస్తాలో పెద్ద కర్ర సహాయంతో ఆటో నలుగురు ఇటో నలుగురు పట్టుకొని ఈ బంధం నుండి గ్రామానికి తీసుకు వెళ్తున్న గ్రామ ప్రజలు, మా బాధలు ఎన్నడు తీరుతాయో సారు, ఇప్పటికైనా మా గ్రామానికి చిన్న వంతెన కట్టాలని గ్రామ ప్రజల ఆవేదన తక్షణమే మా కేశవపురం గ్రామానికి బిర్జి వేసి ఈ ప్రభుత్వంలోనైనా కన్ను తెరుస్తారా సారు..

# శాస్త్రీయ విద్య సాధనే ధ్యేయంగా విద్యార్థి ఉద్యమాలను ఉద్ధృతం చేద్దాం




**పి.డి.ఎస్.యు.50వ వార్షికోత్సవ సభలు విద్యా సంస్థల్లో విస్తృతంగా జరుపుదాం**

**పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్

విప్లవ విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తితో శాస్త్రీయ విద్యాసాధనే ధ్యేయంగా విద్యార్థి ఉద్యమాలను ఉద్ధృతం చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు విద్యార్థిలోకానికి పిలుపునిచ్చారు. మంగళవారం హన్మకొండలోని అశోక సెంటర్ లో పి.డి.ఎస్.యు. 50వ వార్షికోత్సవ సభలను అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విస్తృతంగా నిర్వహించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ ముద్రించిన వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ.... భారత విప్లవ విద్యార్థి ఉద్యమ చరిత్రలో పి.డి.ఎస్.యు. ప్రత్యేక చరిత్ర కలిగి ఉన్నదని, జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, దుస్సా చేరాలు, బొమ్మ సాంబయ్య, రంగవల్లి, మారోజు వీరన్న లాంటి ఎందరో వీరులు విద్యార్థుల హక్కులు, శాస్త్రీయ విద్య, సమ సమాజ స్థాపన కోసం పోరాడుతూ అమరులయ్యారని గుర్తు చేశారు. 78 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనారిటీ, తాడిత, పీడిత వర్గాలకు ఉచిత నాణ్యమైన విద్య, వైద్యం అందించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో, దేశంలో ప్రభుత్వాలు విద్యారంగ బాధ్యత నుండి క్రమంగా తప్పుకోవడంతో విద్యారంగం పూర్తిగా ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్లి వ్యాపారమయం అయ్యిందని, పేద వర్గాలకు విద్యారంగం అందని ద్రాక్షల పాలకులు మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. అక్టోబర్ 12, 13 తేదీల నాటికి పి.డి.ఎస్.యు. ఆవిర్భవించి 50సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో సభలు, సమావేశాలు, గ్రూప్ మీటింగ్స్ విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. గ్రేటర్ వరంగల్ నగర కమిటీ నాయకులు రవి, అభిషేక్, అఖిల్, కె.కళ్యాణ్ వర్షిత్, కే.కేశవ్, బి.రాజ్ కుమార్, చరణ్, సయ్యద్ అజహర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడకండి ప్రభుత్వం అండగా ఉంది



**ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్**

టైమ్స్ ఆఫ్ వార్త -మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

భారీ వర్షాల కారణంగా చిన్న గూడూరు మండలంలోని ఆకెరు పరివాహక ప్రాంతంలో కొట్టుకుపోయిన రోడ్లను,మరియూ చెరువు కట్టలను ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్ పరిశీలించారు.అనంతరం నష్టపోయిన రైతులకు భరోసా కల్పించారు ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకుంటుందని తెలిపారు.సత్వరమే రొడ్లనిర్మనం పునరుద్ధరించే విధంగా అధికారులకు ఆదేశాలు జారీచేస్థమని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పొరిక బలరాం నాయక్,డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గునిగంటి కమలాకర్,చిన్న గూడూరు మండల సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి, నాయకులు సూధగాని నగేష్, పిల్లి వీరన్న ఆధాం,శ్రీనివాస్,జహంగీర్ పాషా,రమేష్,బిక్కు,స్థానిక తహశీల్దార్ మహబూబ్ ఆలీ,ఎంపీడీవో రామారావు, పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**ఎకరానికి 30 వేలు నష్టపరిహారం చెల్లించాలి**

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండు బానేష్**

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి




రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు వరి, పత్తి, మొక్కజొన్న, మిర్చి తదితర వాణిజ్య ఆహార పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని, తక్షణమే ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండు బానేష్ మంగళవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తీవ్ర ముప్పునుండి రైతులను, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకొని, ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. నీట మునిగిన వాణిజ్య, ఆహార పంటల దిగుబడులు భారీగా తగ్గిపోయే పరిస్థితి ఉన్నందున, నీట మునిగిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంట నష్టాన్ని వాస్తవ సాగుదారులకే చెల్లించాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు పర్యటించి, పంట నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వానికి తక్షణమే నివాదిక ఇచ్చి, రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

# బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్**

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

దేశ వ్యాప్తంగా సోమవారం ప్రారంభమైన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, ప్రతి 5 సంవత్సరాలకు ఒక్క సారి జరిగే బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం ఢిల్లీ బీజేపీ కేంద్ర కార్యక్రమంలో దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులలో బీజేపీ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడతామన్నారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి, హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు, రాబోయే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఒక్క పునాది లాగా ఉపయోగ పడుతుందని తెలిపారు.బీజేపీ పార్టీ ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ అని, గతంలో కంటే ఈ సారి భారీగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ప్రజలు సైతం బీజేపీ పార్టీలో సభ్యత్వం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని, ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యత్వం పొందటానికి 8800002024 నంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి, సభ్యత్వం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎనగందుల కృష్ణ మూర్తి, రజనీష్ జైన్, దుర్గం అశోక్, పట్టి వెంకట కృష్ణ, జోగుల శ్రీదేవి, బోద్దున మల్లేష్, కోడి రమేష్, బద్రి నాయక్, మధవరపు వెంకట రమణ రావు, బొలిషెట్టి అశ్విన్, మాసు రజినీ, చిలుముల శ్రీకృష్ణ దేవరాయలు, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, గోపతి రాజయ్య, శైలెందర్ సింగ్, గడ్డం స్వామి రెడ్డి, జాడి తిరుపతి, మంత్రి రామన్న లు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి ఎస్ అండ్ పిసి నూతన పిట్ కమిటీ ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి ఏరియాలోని ఎస్ అండ్ పిసి విభాగం సింగరేణి కోల్ మెన్స్ లేబర్ యూనియన్(ఐఎన్టియుసి) నూతన పిట్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య తెలిపారు. మంగళవారం యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య నూతనంగా ఎన్నికైన ఎస్ అండ్ పిసి విభాగం పిట్ కమిటీ సభ్యులను సింగరేణి ఏరియా సెక్యూరిటీ అధికారి రవి కి పరిచయం చేశారు.ఈ సందర్భంగా దేవి భూమయ్య మాట్లాడుతూ, యూనియన్ నూతన పిట్ కార్యదర్శిగా కెఆర్ సంపత్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శిగా చంద్రగిరి మురళి ల తోపాటు షిఫ్టుల ఇంచార్జ్ లను, ఇతర పిట్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని, నూతన పిట్ కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సెక్యూరిటీ విభాగానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి, కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సిందిగా సూచించారు. అనంతరం నూతన పిట్ కార్యదర్శి కెఆర్ సంపత్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ కు, యూనియన్ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్యకు, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య లకు, సెక్యూరిటీ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సెక్యూరిటీ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్, కేంద్ర కమిటీ సభ్యులు జగన్నాథ చారి, సెక్యూరిటీ సిబ్బంది లు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో బిసి కుల గణన చేపట్టి, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచిన తర్వాతనే, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు బీసీ రిజర్వేషన్ 42 శాతానికి పెంచి, వాటిని ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 క్లాజ్ 4 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి కుల గణన చేసే అధికార రాష్ట్రానికి ఉన్నదని, ఇది బీసీల న్యాయమైన డిమాండ్ అని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లాలో నిర్వహించిన బీసీ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీ కుల గణన చేపట్టి, స్థానిక సంస్థలలో బీసీలకు బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచి, వాటిని వర్గీకరిస్తామని హామీ ఇచ్చి, ఎన్నికల మేనిఫెస్టోలో సైతం పొందుపరిచిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికార చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలలు గడుస్తున్న కుల గణనపై స్పష్టమైన వైఖరి లేకపోవడం అంటే ఇది బీసీ లను మభ్యపెట్టడం అవుతుందన్నారు. ఇప్పటికేనా బీసీ కుల గణన చేపట్టి, బీసీల న్యాయమైన ఆకాంక్షలను, బీసీలకు రావలసిన ప్రజాస్వామ్య వాట ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో పోరాటం మరింత ఉద్ధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు అక్కల రమేష్, శాఖపూరి భీమ్ సేన్, అంకం సతీష్, బూరె మల్లేష్, రాజు లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (04-09-2024)MAAA_times of varha main (13-2).qxd 9/4/2024 6:11 AM Page 3



# బాపునగర్‌లో చేపల సందడి





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నైరుతి రుతుపవనాలు చురుగ్గా ఉండడం దానికి తోడు అల్ప పీడనం ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. నాలుగు రోజులుగా జిల్లాలో పలుచోట్ల కుండ పోతా వాన పడింది.వాగులు వంకలు ఉప్పొంగాయి.పలుచోట్ల కాలువలకు గండ్లు పడ్డాయి.లోతట్టు ప్రాంతాల్లోని కాలనీలు నీట మునిగాయి.రహదారులపైకి నీళ్లు చేరాయి. ఈక్రమంలోనే నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండలంలో కురిసిన భారీ వర్షానికి పంట పొలాలకు చేపలు కొట్టుకోవచ్చాయి. రైతులు వలలు లేకుండానే సులువుగా చేపలు పట్టుకున్నారు. అలీసాగర్ జలాశయం గేట్లు ఎత్తడంతో జలాశయంలో ని చేపలు వాగు ల్లోకి కొట్టుకొని రావడంతో యువకులు చేపలు పట్టేందుకు పోటీపడ్డారు. పెద్ద ఎత్తున చేపలు లభించడంతో అక్కడే బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై చేపల విక్రయం కొనసాగించారు. కొనుగోలు దారులతో సందడిగా మారింది. వాగుల ద్వారా వరద నీరు పంట చేలలోకి చేరడంతో ప్రస్తుతం పొలం పనులు పక్కనపెట్టి చేపలు పట్టే పనిలో బిజీ బిజీ అయ్యారు.రైతులు బాపునగర్ వద్ద వాగులో చేపలు పట్టి బస్తాల నిండా నింపుకొని కొందరు రోడ్లపై వెళ్లే వాహనదారులకు అమ్మగా మరికొందరు వాటిని తీసుకొని ఇళ్లకు వెళ్తున్నారు. చేపల పులుసు తింటే ఆ కిక్కే వేరు అంటున్నారు.


## పందుల బెడదను నివారించండి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి గ్రామంలో పందుల బెడద విపరీతంగా ఉండటంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పందుల బెడదను నివారించాలని ఊరు మందమర్రి గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు మంగళవారం పట్టణ మున్సి ఓపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు లకు వినతిపత్రం అందజేశారు. అనంతరం గ్రామస్థులు మాట్లాడుతూ, గ్రామంలో దాదాపు 300 ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారని, పందుల బెడద అధికంగా ఉండడం వలన, చాలా పంట నష్టం వాటిల్లుతుందని తెలిపారు. అదే విధంగా పందులు ఇష్టానుసారం గ్రామంలో సంచరిస్తూ, ఇండ్లల్లోకి ప్రవేశించి, నిత్యవసర, సరుకులను, సామాగ్రిని ధ్వంసం చేస్తున్నాయని, కొన్న చిన్న పిల్లలపై సైతం దాడులు చేస్తున్నాయన్నారు. పందుల బెడద అధికంగా ఉండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. పందులను గ్రామానికి దూరంగా తీసుకువెళ్లి, గ్రామ ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఊరు మందమర్రి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లాభాలు ప్రకటించి, బకాయి వసూలు చేయాలి



### ఎస్సిఈయు ఏరియా అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

సింగరేణికి గత ఆర్థిక సంవత్సరం 2023-24 లో వచ్చిన లాభాలను ప్రకటించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు)బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో కల సింగరేణి రీజినల్ అనలైటికల్ ల్యాబ్లో సిఐటియు ఆధ్వర్యంలో పలు కార్మిక సమస్యలపై ల్యాబ్ కెమిస్ట్ భాస్కర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వెంకట సాయి మాట్లాడుతూ, గత ఆర్థిక సంవత్సరం లాభాలు తెలపాలంటూ సింగరేణి యాజమాన్యానికి వినతి పత్రాలు ఇస్తున్న ఇప్పటివరకు స్పందించకపోవడం సరైన విధానం కాదన్నారు. సింగరేణికి గత ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలు తెలియజేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గెలిచిన కార్మిక సంఘాలకు గుర్తింపు పత్రం ఇవ్వనందున్న లాభాల వాటా కై సింగరేణి యాజమాన్యం అన్ని కార్మిక సంఘాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు తీసుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణికి రావాల్సిన బకాయిలను ఉంటేనే ప్రభుత్వం చొరవ చూపి ఇప్పిస్తే, సింగరేణి మరింత ఆర్థికంగా బలోపేతమయ్యే అవకాశం ఉంటుందన్నారు. వీటితోపాటు పలు పెండింగ్ కార్మిక సమస్యలైన అలవెన్సులపై ఐటీ మాఫీ, సొంతింటి కల తదతర కార్మిక సమస్యలు పెండింగ్లో ఉన్నందున సమస్యలపై అన్ని సంఘాలను ఆహ్వానించి, సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, రమేష్, ల్యాబ్ కెమిస్టు, శాంపిలింగ్ మజ్దూర్ లు, జనరల్ మజ్దూర్ లు పాల్గొన్నారు.

# జర మా రోడ్డును పట్టించుకోండి సార్

### గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి ఆమడ దూరమైన తుంగతుర్తి

### పేరుకే నియోజకవర్గం అభివృద్ధి మాత్రం శున్యం

### ప్రజలు ఎంత మొరపెట్టుకున్న పట్టించుకోని అధికార యంత్రాంగం పాలకులు

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండలం లోని వెలుగు పల్లి నుండి వెళ్లే 365 రహదారి పక్కన, తుంగతుర్తి కి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు గత పది సంవత్సరాల నుండి గుంతల మయమై వాహనాల రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంతేకాకుండా ఈ రోడ్డు నుండి అనేక ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. అయినా కానీ గత స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చూసి చూడనట్టుగా వెళ్లిపోయారు. తుంగతుర్తి ప్రజల మెప్పు కోలు కోసంహాగత మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావుని తీసుకొచ్చి శంకుస్థాపన చేశారు. కానీ అప్పటినుండి ఇప్పటివరకు ఈ రోడ్డు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. చుట్టపు చూపుగా వచ్చి శంకుస్థాపనలే తప్ప అభివృద్ధి జరిగింది ఏమీ లేదని అన్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రస్తుత ఎమ్మెల్యే మందుల సామేల్, ఈ రోడ్డును అభివృద్ధి చేస్తారో లేదో అని తుంగతుర్తి ప్రజలు మొర పెట్టుకుంటున్నారు.

## బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయిని సన్మానించిన కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మీరు స్వచ్ఛందంగా సేవ చేయడానికి ముందుకు రావడం అభినందనీయం అని, మీ సేవలు అందరికి అవసరం, సామాజిక, కమ్యూనిటీ గ్రామాలలో పట్టణలలో జరిగే సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు వెళ్లాలని, మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని, అన్నారు. అదేవిధంగా తెలంగాణ హై కోర్ట్ లీగల్ సర్వీస్ అథా రిటీ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మీరు కేసులను, తగాదాలు, సమస్య పరిష్కారం, మధ్యవర్తిత్వం వహించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అయ్యాలా సంతోష్, అహ్మద్ హుస్సేన్ , రామకృష్ణ రెడ్డి, నాగులగామ సాయిబాబా, పుష్పావతి పాల్గొన్నారు.

## నేడే శ్రీకృష్ణ ఉత్సవం..



టైమ్స్ ఆఫ్ వార్త -బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి ఫంక్షన్ హాల్ లో నేడు బుధవారం సాయంత్రం పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తున్నామని కామారెడ్డి ఇస్కాన్ ప్రతినిధి వెంకట దాసు ప్రభు జి అన్నారు. మంగళవారం బాన్సువాడ ఇస్కాన్ భగవద్గీత సత్సంగం భవనములో విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులకు డ్రగ్స్ పైన వ్యాసరచన పోటీ, భగవద్గీత 12వ అధ్యాయ శ్లోకాల పఠనం, సాంప్రదాయ దుస్తుల పోటీ, తదితర కార్యక్రమాల నిర్వహించామని వారికి ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా బహుమతుల పంపిణీ ఉంటుందని అన్నారు. అలాగే హైదరాబాద్ నుంచి వచ్చే ఇస్కాన్ ప్రతినిధులచే ప్రవచనం, సాంస్కృతిక కార్యక్రమాలు, చెప్పన్భోగ్ ప్రసాద అర్పణ, కీర్తన, తదితర కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో బాన్సువాడ ఇస్కాన్ ప్రతినిధులు మల్లికార్జున్, నాగరాజ్, అరవింద్, కామారెడ్డి ప్రతినిధులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ దొంగల అరెస్ట్



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

ట్రాన్స్ఫార్మర్ చూరి కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు బాన్సువాడ డి.ఎస్.పి సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. కామారెడ్డి. మెదక్, జిల్లాలోని ఎనిమిది పోలీస్ స్టేషన్ల పరిధిలో 59 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసం చేసి ఆరు క్వింటాళ్ల రాగి తీగ చోరీ చేసిన నిందితులను పట్టుకున్నామని తెలిపారు. రాగి తీగ విలువ ఆరు లక్షలు ఉంటుందన్నారు. సోమవారం నిజం సాగర్ ఎస్సై సుధాకర్ నర్సింగ్ రావు పల్లి చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా నిందితులు అనుమానాస్పదంగా కనిపించడంతో విచారించగా నేరం ఒప్పుకున్నారని చెప్పారు. నిందితులు మెదక్ జిల్లా అల్లాదుర్గ మండలం ముస్లాపూర్ గ్రామానికి చెందిన ఓబిడి లింగమయ్య అలియాస్ నాని, చిత్తరి రమేష్, తురపా టి ఏసు, దాసరి రాజు, తురపా టి అంబయ్యను అదుపులోకి తీసుకోగా.. మరో ఇద్దరు నిందితులు కడమంచి పాపయ్య హత్య కేసులో జైల్లో ఉండగా, పోచయ్య ఆచూకీ దొరకలేదన్నారు. కేసును చేదించిన బాన్సువాడ రూరల్ సీఐ సంపంగి సత్యనారాయణ గౌడ్, నిజాంసాగర్ ఎస్సై సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ సతీష్, కానిస్టేబుల్ వసీ, శ్యామ్, రఘు, సంగమేశ్వర్, రాజు, బాలాజీ లను కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ అభినందించినట్లు బాన్సువాడ డి.ఎస్.పి సత్యనారాయణ తెలిపారు.

## సీఎం హైడ్రాను తెలంగాణ అంతట అమలు చేయాలి

### ఏఐఎస్‌బి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ భూములు,ప్రభుత్వ స్థలాలకు రక్షణ కావచంగా మారిన హైడ్రాను హైదరాబాద్ లోనే కాకుండా తెలంగాణ రాష్ట్రమంతాట వెంటనే అమలు చేయాలనీ ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అంతాట ప్రభుత్వ భూములు, అటవీశాఖ భూములు,అసైన్మెంట్ భూములు ఆయా శాఖలకు చెందిన స్థలాలు కబ్జాలకు గురికావడం జరిగిందన్నారు. హైడ్రా చట్టం ద్వారా దీనిని తిరిగి స్వాధీనం చేసుకోవడమే కాకుండా ప్రభుత్వ స్థలాలు అక్రమణకు గురికాకుండా ఉంటాయని , ఈలాంటి ప్రభుత్వ స్థలాలు ప్రజల సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించుకోవచ్చని ఆయన అన్నారు.

## గ్రామాభివృద్ధికి నిధుల మంజూరు కోసం ఎమ్మెల్యేకు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

మండల పరిధిలోని వెలువర్తి గ్రామ అభివృద్ధికై నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి తన క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు హై స్కూల్ కు ప్రహరీ గోడ, మరియు స్వీపర్, అటెండర్ లను నియమించాల్సిందిగా, అదే విధంగా గ్రామం నుండి వివిధ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని, గ్రామంలో వెయ్యి మీటర్ల సిసి రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని, గ్రామంలో తాగునీటి సమస్యను తీర్చడానికి నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నారీ ముత్యాలుకు 2 లక్షల 10వేల రూపాయల ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ కల్మారి చంద్రయ్య, బైరు సైదులు గౌడ్, పిట్టల గణేష్, పరకాల ముత్యాలు, నారీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

పురపాలక చైర్మన్ జంగం గంగాధర్ , పురపాలక కమిషనర్ బి. శ్రీహరి రాజు పురపాలక సంఘం పరిధిలోగల ఫిల్టర్ బెడ్ , మెయిన్ రోడ్, కల్కి చెరువుగట్టు పై జరిగే పారిశుద్ధ్య పనులను మంగళవారం పర్యవేక్షించడం జరిగింది. అనంతరం మూడో వార్డులో వర్షానికి కూలిపోయి స్థితిలో ఉన్న ఇంటివారిని హెచ్చరించి వేరే చోటికి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పరి గారి సరిత నర్సుగొండ, వార్డు అధికారులు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కోటదుర్గమ్మకు వెండి వస్తువులు బహూకరించిన గోపి మెడికల్

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ



బాన్సువాడ పట్టణంలో ని కోటగల్లీ లో వెలసిన కోట దుర్గామాత ఆలయంకు గజ్జెల గోపి, గోపి మెడికల్ వారు అమ్మవారికి వెండి తీర్థం చెంబు14 '2 తులాలు అమ్మవారి గుడికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కులకర్ణి అరుణ్ వారికి వారి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని దీవించారు.

TIMES OF VARTHA (04-09-2024)MAAA_times of varha main (13-2).qxd 9/4/2024 6:11 AM Page 4



# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం




**ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులకు సమన్వయంతో వుండండి**

**మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

పంట నష్టపోయిన రైతులను తప్పకుండా ఆదుకుంటామని మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి అన్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పూర్తిగా నిండిన ఉత్తర తెలంగాణ వరప్రదయిని శ్రీరాం సాగర్ ప్రాజెక్టును ఎమ్మెల్యే సూదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సందర్శించారు. ఈ సందర్భంగా సూదర్శన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఆరోజుల్లో లక్షల ఏకరలకు నీరు అందించే విదంగా ఆనాటి ప్రధాని నెహ్రూ శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ కు శంకుస్థాపన చేసారని అన్నారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టు పూర్తిగా నిండి కలకల లడుతుందని, ప్రాజెక్టులోకి 2.30 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుందని, రైతులకు ఖరీఫ్ సీజన్ పూర్తియే వరకు నీరు అందించే విదంగా ప్రణాళికలు తయారు చేసి నీరు అందిస్తామని తెలిపారు. అదేవిధంగా వర్షాలు పడితే మొదటగా వచ్చేది విద్యుత్ సమస్య కావున అలాంటి సమస్య రాకుండా ఇంజనీర్లు వ్యవసాయం కోసం వదిలే నీతితో 25 పర్సెంట్ విద్యుత్తు తయారు చేసే విధంగా రూపొందించారని, విద్యుత్తు తయారు చేసేటప్పుడు పొల్యూషన్ లేకుండా అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులను అభినందించారు. అంతేకాకుండా వర్షాలతో అక్కడక్కడ ఇళ్లు కోల్పోయిన వారు అధైర్య పడవద్దని వారికి ప్రభుత్వం ఇళ్లు నిర్మించే బాధ్యత తీసుకుంటుందని ఆయన అన్నారు. పంట నష్టం జరిగిన రైతులకు అధికారులతో పర్యవేక్షించి నష్టపరిహారం అందిస్తామని ఎవరు అధైర్య పడవద్దని సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుదు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహిర్ బిన్ హందన్, రాష్ట్ర వితనాభివృది చైర్మన్ అన్వేష్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నాగేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికేలా నర్సారెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుదు ముప్ప గంగారెడ్డి, బాల్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుదు వెంకటేష్ గౌడ్, మెండొర మండల అధ్యక్షుడు ముత్యం రెడ్డి, వేల్పూరు మండల అధ్యక్షుడు నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపుతో తీవ్రంగా నష్టపోయిన రైతు బొమ్మకంటి సైదులు






**ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకలు**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ఓ రైతు సాగు చేస్తున్న పత్తి పంట నీట మునిగి తీవ్రంగా నష్టపోయిన సంఘటన మండల పరిధిలోని రావినూతల గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రావినూతల గ్రామానికి చెందిన బొమ్మకంటి సైదులు అనే రైతు కి చెందిన సర్వే నెంబర్ 81/ఆ లో సాగు చేసిన నాలుగు ఎకరాల పత్తి పంట బారి వర్షాలకు వాగు ఉధృతికి సుమారు రెండు ఎకరాల పంట నీటిలో మునిగి కొట్టుకొని పోయింది. దానితో పాటు ఇటీవల తన చేనుకి తోలించిన వెయ్యి ట్రిప్పులు చెరువు మట్టి కూడా కొట్టుకొని పోయిందని, వ్యవసాయ శాఖ అధికారులు తన చేనును పరిశీలించి ప్రభుత్వం నుండి సాయం వచ్చేలా చేయాలని రైతు బొమ్మకంటి సైదులు వాపోతున్నాడు. బొమ్మ కంటి సైదులు పొలంతో పాటు వాగు వెంట ఉన్న పలువురి రైతుల పొలాలు కూడా వాగు ఉధృతికి పంట కొట్టుకొని పై తీవ్రంగా నష్టపద్దారు.

## రక్షిత మృతి పై విచారణ చేపట్టాలి




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండలం ప్రొఫెసర్ జయశంకర్ సార్ వ్యవసాయ పరి శోధన కేంద్రంలో పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని రక్షిత ఆత్మహత్యపై ప్రభుత్వం పోలీసులు సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థిని రక్షిత ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సంఘటనపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ పకడ్బందీగా చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల తమ పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి పదివేల రూపాయల విరాళం అందించిన భాగం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ఖమ్మం జిల్లాలో తుఫాను కారణంగా ముంపుకు గురైన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించ టానికి వచ్చిన తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం నాగేశ్వరరావు గురువారం ఖమ్మంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కలిసి వారి తండ్రిగారైన భాగం నాయుడు, చెల్లెలు బాలినేని విమల జ్ఞాపకార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి పదివేల రూపాయలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరావు ల సమక్షంలో అందజేసినారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందించిన భాగం నాగేశ్వరావు ను జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల తో పాటు పలువురు అభినందించినారు.

## కాంగ్రేస్ కార్యకర్తకు ప్రమాదం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



కాంగ్రేస్ కార్యకర్తకు ప్రమాదం జరిగిన ఘటన వెలుగుచూసింది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలాయున్నాయి. మాక్లూర్ మండల చిన్నపూర్ గ్రామానికి చెందిన కాంగ్రేస్ కార్యకర్త నఫీజ్ అనే యువకుడు, వర్షంవల్ల పూర్తిగా తడిసి యుండడంతో వేడి నీటితో స్నానం చేద్దామని కట్టెలపొయ్యి వెకిగించటానికి, డిజిల్ కట్టెలపైపోసి వెలిగొంచడంతో ఒక్కసారిగా మంటలుచెలరేగి అంటుకున్నాయని స్థానికులు తీలియజేశారు. నఫీజ్ అరవడముతో స్థానికులు గుమిగూడి కుటుంబసభ్యులతో కలిసి, నిజామా బాద్ జనరల్ ఆసుపత్రికి చికిత్సనిమిత్తం తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్, పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి, నఫీజ్ పరిస్థితితెలుసుకొని,అక్కడి వైద్యసిబ్బందితో మెరిగైనవైద్యం అందించాలని కోరినట్లు స్థానికులు తెలియజేశారు .

## గణేష్ విగ్రహా ప్రతిమల ఏర్పాటుకు ఆన్ లైన్ ద్వారా సమాచారం అందించాలి

**నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్




వినాయక చవితిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసుకునే గణేష్ విగ్రహాల ఏర్పాటుకు సంబం ధించిన సమాచారాన్ని ఆన్ లైన్ ద్వారా అందజేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సూచించారు. సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకునే కలిసికట్టు తనం మని నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్ ప్రజల సొంతమని, రానున్న వినాయక చవితి ఉత్సవాలను నిర్విఘ్నంగా జరుపుకోవడంలో ఉత్సవ కమిటీలు, యువజన సంఘాలు మీ పోలీసులకు సహకరించాలన్నారు. ఈ నెల 7న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని అన్ని గణేష్ మండపములకు సెక్యూరిటి ఇవ్వడానికి, పాయింట్ బుక్ ఏర్పాటుకోసం సమాచారం ఇవ్వాలన్నారు. కావున నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలోని అన్ని గ్రామాలలోని ఆయా వీధులలో గణపతిని ప్రతిష్టించుకునే సంఘాల వారు, కాలనీల వారు లింక్ ద్వారా సమాచారం అందించాలన్నారు.

## ప్రైవేటు పాఠశాల,కళాశాలల కార్యవర్గం ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ ప్రైవేటు పాఠశాల, కళాశాలల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం పట్టణంలో ప్రైవేటు పాఠశాల, కళాశాలల యాజమాన్యాలు నిర్వహించిన సమా వేశంలో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. అధ్యక్షునిగా ముస్త్యాల హరికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సాలూర ప్రజ్ఞా హై స్కూల్ కరస్పాండెంట్ మిద్దెల రాజు, కోశాధికారిగా విజయ సాయి హైస్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్, గౌరవ అధ్యక్షులుగా విద్యావికాస్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శ్రీనివాస్ రావును లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సెక్రెటరీలు పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి ఎంపీడిఓ శంకర్..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టి సారించి సీజనల్ వ్యాధుల పట్ల ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శిలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడిఓ శంకర్ సూచించారు.మంగళవారం ఎడపల్లి ఎంపీడీవో కార్యాలయంలో మండల కార్యదర్శులతో సీజనల్ వ్యాధులు నివారణ పారిశుధ్యంపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎడపల్లి మండలంలో సీజన్ సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయని మండలంలో పలు గ్రామాల్లో పెద్ద ఎత్తున డెంగ్యూ కేసులు నమోదవు తున్నాయని దీనిపై ప్రతి గ్రామపంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.గ్రామాల్లో పారిశుధ్యం పై దృష్టి సారించి డ్రైనేజీలు శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వారానికి రెండు మూడుసార్లు ఫాగింగ్ చేయాలని, యాంటీ లార్వా మందులను స్ప్రే చేయాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, వ్యాధులను అరికట్టేందుకు ముందు జాగ్రత్తగా ప్రతి గ్రామపంచాయతీలో ఫాగింగ్ యాంటీ లార్వా మందులను నిల్వ ఉంచుకోవాలని సూచించారు. ప్రతి కార్యదర్శి ప్రత్యేక దృష్టితో గ్రామాల్లో పారిశుద్ధ్యం సక్రమంగా ఉండే విధంగా తమ సిబ్బందితో కార్యాచరణ చేపట్టాలని అన్నారు. ప్రతీ గ్రామానికి బ్లీచింగ్ పౌడర్ ను సరఫరా చేయడం జరుగుతుందని సక్రమంగా వినియో గించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ మన్మోహన్ శాస్త్రి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గబ్బర్ సింగ్, హెల్త్ సూపర్వైజర్ రాజేశ్వర్, ఆయా గ్రామాల కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాన్ని సందర్శించిన అధికారులు



**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

మంజీరా పరివాహక ప్రాంతం ముంపు గ్రామమైన బోధన్ మండలంలోని హంగర్గా గ్రామాన్ని అధికారులు సందర్శించారు. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నది ప్రవాహం ఉధృతంగా పెరగడంతో హంగార్గా గ్రామ శివారులో వరద నీరు పోటెత్తడంతో పంటపొలాలు నీటమునిగాయి. దీంతో బోధన్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్ మంగళవారం బోధన్ తహసిల్దార్ విఠల్ తో కలిసి ముంపు గ్రామాన్ని పరిశీలించారు. కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్, పంచాయతీ కార్యదర్శి,సిబ్బంది ఉన్నారు

## అర్హులకే డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని తహసీల్దార్ కు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తమ గ్రామంలో ఇండ్లులేని అర్హులైన పేదలకు ఇవ్వాల్సిన డబుల్ బెడ్ రూంలు అనర్హులకు ఇచ్చారని ఆరోపిస్తూ ఎడపల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన పలువురు నిరుపేదలు తహసీల్దార్ ధన్వాల్ కు మంగళవారం వినతి పత్రాన్ని అందించారు.రోజూ వారిగా కూలీ పనులు చేసుకొని జీవనం సాగించే తమకు గ్రామ శివారులో నిర్మించిన 30డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో తమకు ఇవ్వలేదని,అనర్హులకు ఇచ్చారని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.అర్హులైన లబ్ధిదారుల ఎంపిక గ్రామ స్థాయిలో విచారణ చేపట్టి అర్హులకు డబుల్ ఇండ్లు ఇచ్చేలా చూడాలని వారు ఎమ్మార్వోను వేడుకున్నారు. ఈ మేరకు గ్రామంలో అర్హులైన పేదల వివరాలతో కూడిన జాబితాను ఎమ్మార్వోకు అందజేశారు.

## ఎడపల్లి పిఆర్టియు నూతన కార్యవర్గం ఏర్పాటు




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల పిఆర్టియూ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు.ఏకగ్రీవంగా ఎన్నుకొని ఎన్నికైన వారికి నియామక పత్రాలను జిల్లా అధ్యక్షుడు ప్రొద్దుటూరి మోహన్ రెడ్డి అందజేశారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ప్రొద్దుటూరి మోహన్ లు హాజరై ఎజండా అంశాలను చర్చించారు, తర్వాత 2024-26 సంవత్సరాలకు గాను మండల నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించి నూతనంగా ఎన్నికైన వారికి నియామక పత్రాలను జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, ఎన్నికల అధికారులు అందజేశారు. పిఆర్టియు మండల నూతన అధ్యక్షునిగా సిహెచ్ సాయిరెడ్డి, జనరల్ సెక్రటరీగా టి గోవర్ధన్,అసోసియేట్ అధ్యక్షులుగా ఎం శ్రీనివాస్ రావు, సంయుక్త కార్యదర్శిగా ఎల్ బాలేష్,మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా నూర్జాహాన్ లు ఎన్నికయ్యారు.అనంతరం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ...తన పై నమ్మకముంచి తనకు అధ్యక్ష పదవిని అందజేసిన వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసారు. ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
04-09-2024


# నగర అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి



నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగర అభివృద్ధి కోసం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అంతా చిత్తశుద్ధితో పనిచేయాల్సిన బాధ్యత ఉందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మంద మకరంద్, వివిధ విభాగల మున్సిపల్ ఉన్నత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ముఖ్యంగా రెవిన్యూ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగల పై ప్రజల నుంచి అనేక పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. నగరంలో రోడ్స్, డ్రైనేజీ, శానిటేషన్ విషయంలో మొదటి నుంచి హెచ్చరించడం జరుగుతుందని, వర్షాకాలనికి ముందే కాలనిలో కనీసం గుంతలు అయినా పుడ్చాలని చెప్పినా పూర్తి కాకపోవడం పై మండిపడ్డారు. బీటీ తో గుంతలు పుడ్చాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ రెవిన్యూ పెంచి ఖర్చులు తగ్గించుకొని మున్సిపల్ కి వచ్చే ప్రతి పైసా నగర అభివృద్ధికి ఖర్చు చేయాలని సూచించారు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులంత అప్రమత్తంగా ఉండాలని, స్టామ్ వాటర్ లోతట్టు ప్రాంతాలలో తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. చిన్నారి అనన్య సంఘటన మనందరిని కల్చివేసిందని, అలాంటి సంఘటనలు పునరావృతం కావొద్దని అధికారులను హెచ్చరించారు. నగరంలో శిథిల అవస్థలో ఉన్న ఇళ్ళ పై దృష్టి పెట్టాలని, నష్టం జరగకముందే చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ వారికీ సూచించారు. కమర్షియల్ భవనాలలో, సెల్లార్ పార్కింగ్ ప్రదేశాల్లో వ్యాపారాలు నడపడం వల్ల రోడ్ పైన వాహనాలు నిలపడం ట్రాఫిక్ కు అంతరాయం కల్గుతుందని, అటువంటి వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. అంటువ్యాధులు ప్రభలుతున్న ఈ సమయంలో మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డ్రైనేజీ పూడికలు రోజువారీ దినచర్యగా విధులు నిర్వర్తిస్తూ దోమల బెడద నివారణకు ఆయిల్ బాల్స్, స్ప్రే, ఫాగింగ్ వంటి కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేసారు. కుక్కలు, కోతుల బెడదకు కూడా నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ శంకర్, మున్సిపల్ మేనేజర్ జనార్ధన్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సత్యనారాయణ, మున్సిపల్ ఎం ఈ మురళి, ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

అల్విన్ కాలనీ డివిజన్, ఎల్లమ్మబండ, పీజేఆర్ నగర్ బస్తికి చెందిన టి.వీరేశ్ అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించి (సి ఏం ఆర్ ఎఫ్ -ఎల్ ఓ సి ) ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆరఫ్ బిఎల్ ఓ సి మంజూరి పత్రాలను నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితుడికి అందించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు బాష్పక యాదగిరి,రవి,వెంకన్న, బాధితుడి తండ్రి మారుతి తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీటితో దోమల బెడద ఉందని ఆరోపణలు





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలోని బస్ స్టాండ్ వెనక గల కాలనీలో మురుగునీరు పేరుకు పోవడంతో విష జ్వరాలు, డెంగ్యూ వ్యాధి బారిన పడుతున్నామని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. ఈ మేరకు మంగళవారం ఒకటవ వార్డులోని కాలనీ వాసులు కాలనీలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ…ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కాలనీలో ఓపాడుబడిన బావి పూర్తిగా నిండిపోయి దుర్గంధం వెదజల్లుతూ దోమలకు నిలయంగా మారిందని,అంతేకాకుండా వర్షపు నీరంతా కాలనీలో రోడ్లపై ప్రవహిస్తూ ఉండడంతో ఇబ్బందుల పాలవుతున్నామని వాపోయారు. దోమల బెడద ఎక్కువవడం వల్ల కాలనీ వాసులు వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. ఇటీవల కాలనీలో అనేక మందికి డెంగ్యూ వ్యాధిన భారిన పడి ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఉన్నారని, మరికొంతమంది విషజ్వరాలతో బాధపడుతూ ఉన్నారని తెలిపారు. తమ కాలనీలోని పాడుపడ్డ బావి విషయమై, కచ్చా డ్రైనేజీ, గుంతలు రోడ్లు,కాలనీ చుట్టూ మురుగునీరు విషయమై పలుమార్లు పంచాయతీ సిబ్బందికి పిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇకనైనా సంబంధిత జిల్లాస్థాయి అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

## జాన్కంపేట్‌లో ప్రత్యేక వైద్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

డెంగ్యూ కేసులు విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి రాజశ్రీ పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం ఎడపల్లి పీహెచ్సి ఆధ్వర్యంలో మండల వైద్యాధికారులు జాన్కంపేట్ లో ప్రత్యేక వైద్యశిభిరం నిర్వహించారు. ఈశిబిరాన్ని జిల్లా వైద్యాధికారి రాజశ్రీ, డిప్యూటీ డిఎం హెచ్ఓ రాజు,లు సందర్శించారు. గ్రామంలో డెంగ్యూ కేసులు నమోదు కావడంతో అప్రమత్తమై డెంగ్యూ, జ్వర నిర్ధారణ పరీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ రాజు, మండల వైద్యాధికారి డా.షాహిస్తా ఫిర్దోస్, డా.సాధిక, హెల్త్ సిబ్బంది, ఆశాకార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## రోడ్డుపై ప్రవహిస్తున్న నీటిని దారిమళ్లించిన కాంగ్రేస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



రోడ్డుపై ప్రవహిస్తున్న నీటిని కాంగ్రేస్ నాయకులు దారి మళ్లించారు. మాక్లూర్ మండలంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షపు నీరు మాణిక్ బండార్ చెక్క వద్ద, 63 వ నేషనల్ హైవే పై ప్రవహిస్తుండడంతో, ప్రయానికులకు ఇబ్బంది కలుగకుండా, జేసిపిని తెప్పించి మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ సమక్షంలో, కాంగ్రేస్ పార్టీ మాక్లూర్ మండల అధ్యక్షులు రవిప్రకాస్ ఆధ్వర్యములో, వర్షపు నీటిని దారి మళ్లించారు. ఈ సందర్భముగా రవిప్రకాష్ మాట్లాడుతూ, రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అదేనుసారం,ప్రజలు ఇబ్బందిపడకుండా ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. కార్యక్రమామంలో వీరితోపాటు మండల మీడియా ఇంచార్జ్ జైల్ సింగ్, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు పీర్ సింగ్, గుత్ప గ్రామమాజీ సర్పంచ్ గంట చిన్నయ్య, టి ఎన్ రెడ్డి, సికిందర్ బాషా, లక్కీ, కిరణ్, ట్రాఫిక్ ఏసీపీ టి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి రాజశ్రీ

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక వైద్య సిబ్బందికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా.రాజశ్రీ సూచించారు. మంగళవారం బోధన్ నియోజకవర్గంలోని సాలూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, పట్టణంలోని పాన్ గల్లిలో గల ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి రాజశ్రీ సందర్శించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, చికిత్సకై వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. నిల్వ ఉన్న మందులను అప్డేట్ చేసుకోవాలని, డెంగీ మలేరియా జ్వరాలు వ్యాపించకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. మలేరియా, డెంగీ పరీక్షల కొరకు సిబ్బంది ఇంటింటికి తిరిగి జ్వర సర్వే చేపట్టాలన్నారు. అవసరమైన చోట్ల హెల్త్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి భవనం పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి వైద్యులు రాజు పాల్గొన్నారు.

## అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దు

### భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### అధికార యంత్రాంగన్ని అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త సూచించారు. నాళాలు, డ్రైనేజీ పొంగుపొర్లుతున్నందున చిన్నారులను, వృద్ధులు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులంతా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండటంతోపాటు మరో 24 గంటలపాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో లోతట్టు ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. నిజామాబాదు నగరంలో డ్రైనేజీ పొంగిపొర్లుతున్న ఇటువంటి సమయంలో త్రాగునీరు కలుషితం అయ్యే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్త తీసుకొని స్వచ్ఛమైన త్రాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు, మునిసిపల్ శాఖకు విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా ఈదురు గాలుల వలన చెట్లు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగల పట్ల జాగ్రత్తగా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న గృహాలలో ఉంటున్న వారు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాలకు దూరంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని, ఏవైనా ప్రమాదం జరిగే విధ్యుత్ స్తంభాలు ఉంటే వాటి వద్ద సూచికలు ఏర్పాటు చేయవలసిందిగా కరెంటు డిపార్ట్మెంట్, మునిసిపల్ శాఖకు విజ్ఞప్తి చేశారు. నగర ప్రజలు కూడా విధ్యుత్ స్తంబాలు తెగిపడిన విద్యుత్ వైర్లతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విషజ్వరాలు ప్రభాలుతున్న ఈ సమయంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మందుల కొరత, డాక్టర్ కొరత లేకుండా చూడాలని వైద్య అధికారులకు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా మునిసిపల్ శానిటేషన్ సిబ్బంది నిల్వ ఉన్న వర్షపు నీటిని, కలుషిత నీటి వ్యర్థలను తొలగించాలని, కాలనిలో దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్, స్ప్రే చేయాలనీ విజ్ఞప్తి చేసారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ సహాయ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. నగర వాసులకు ఎటువంటి ఇబ్బంది ఉన్న నా క్యాంపు ఆఫీస్ నెంబర్ 8309038027కు, జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 08462-220183 వెంటనే సమాచారం అందజేయాలన్నారు.

## రూ. 2లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు చేసిన వినయ్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



అనారోగ్యంతో బాధపడుతున్న ఓ బాధితులకి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరు వినయ్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేయించారు. ఆర్మూర్ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన కే. విజయ ఆరోగ్యం బాగలేనందున విషయం తెలుసుకొని స్పందించి వెంటనే కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి సెల్ఫోన్ ద్వారా మాట్లాడుతూ శాస్త్ర చికిత్స గురించి తెలుపగానే ఆయన వెంటనే స్పందించారు. వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 2,50,000లు మంజూరు చేయించారు. అదేవిధంగా బాధితురాలి ఆరోగ్య పరిస్థితితుల గురించి తెలుసుకున్నారు. వినయ్ కుమార్ రెడ్డి ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంద్రానగర్ బస్తి వాసుల నీటి కష్టాలను తీర్చిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు.. కృతజ్ఞతలు తెలియ జేసిన బస్తి వాసులు



### పదవిలో ఉన్నా లేకున్నా,ప్రజా సేవే లక్ష్యంగా స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు ఆశయ సాధనకై పనిచేస్తా... రాజేశ్వర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ బస్తి వాసుల నీటి కష్టాలను తీర్చేందుకు గత నెల ఆగస్టు 30'వ తేదిన ఇంద్రానగర్ సంక్షేమ సంఘం వారి కోరిక మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఇంద్రనగర్ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో వాటర్ బోర్ వేయించారు, సమస్యపై వెంటనే స్పందించి నిర్ణయం తీసుకున్నందుకు అలాగే వాటర్ బోర్ విజయవంతం అవడంతో ఇంద్రనగర్ బస్తీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ వడ్డేపల్లి రాజేశ్వరరావు ఇంటికి వచ్చి ధన్యవాదాలు తెలియజేసి సన్మానించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ పదవిలో ఉన్న లేకున్నా, అధికారంలో ఉన్న లేకున్నా ప్రజా సేవే లక్ష్యంగా స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు ఆశయ సాధనకై పనిచేస్తా అని తెలియజేశారు, అలాగే ఇంద్ర నగర్ బస్తీ వాసులో మరికొన్ని సమస్యలను నా దృష్టికి తీసుకురావడం జరిగింది వాటిని కూడ తొందరలోనే పరిష్కరిస్తానని బస్తివాసులకు భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఇంద్ర నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు గిరి సాగర్, ప్రధాన కార్యదర్శి ఎం.అర్జున్, కోశాధికారి రాజు,సభ్యులు రవి సాగర్, నాగరాజు, అనిల్, విజయ్, బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి



### కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు వినతిపత్రం

### ప్రభుత్వం 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

### సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఐలాపురం రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గ బాలానగర్ మండల స్థాయిలోని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కమిటీ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన పించను దారులకు సకాలంలో పింఛన్లు అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా 6 గ్యారంటీలను జాప్యం చేయకుండా వెంటనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ప్రజల్ని ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. గత రెండు రోజులుగా వర్షాల కారణంగా ముంపు ప్రాంతాల్లో ఇబ్బందులు పడే అవకాశాలు ఉంటాయని, ముఖ్యంగా చరబండ రాజు నగర్, కళ్యాణ్ నగర్, నవజీవన్ నగర్, సాయి నగర్ పలు బస్తులను అలర్ట్ చేయాల్సిన అవసరం ఉందని జోనల్ కమిషనర్ కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. అందుకు వెంటనే సానుకూలంగా కమిషనర్ స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బాలనగర్ మండల కమిటీ సభ్యులు పి.శంకర్, ఏ.విజయ, దామోదర్, రాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కీ.శే మాధవరం శివయ్య నారాయణరావు వర్ధంతి



### సందర్బంగా ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తండ్రి కీ.శే మాధవరం శివయ్య నారాయణరావు వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

TIMES OF VARTHA (04-09-2024)MAAA_times of varha main (13-2).qxd 9/4/2024 6:11 AM Page 6





## కుమ్మరులకు ఎలక్ట్రికల్ ఫాడరీవీల్స్ పంపిణీ




**టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:**

ఖాదీ గ్రామీణ పరిశ్రమల శాఖ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మంగళవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన కుమ్మరులకు గత సంవత్సరం (2023) ట్రైనింగ్ ఇవ్వబడిన 20 మంది కుమ్మరి కుల సభ్యులందరికీ కేంద్ర ప్రభుత్వ నిధులతో ఎలక్ట్రికల్ ఫౌడరీవీల్స్ (కుమ్మరసారుల) ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్టిఫికెట్లను కూడా అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాంపల్లి యాకయ్య, నాంపల్లి శ్రీను, నాంపల్లి బిక్షపతి, నాంపల్లి ఐలయ్య, నాంపల్లి చిన్న, నాంపల్లి వెంకన్న, శ్రీనివాస్, నాంపల్లి సోమయ్య, నాంపల్లి రాజు, నాంపల్లి వెంకటేశం, నాంపల్లి యాదగిరి, నాంపల్లి మధు, నాంపల్లి సాయిరాం, అమరాజు రాజు, నాంపల్లి చిన్న రాజు, అమరాజు స్వామి, ఓరుగంటి నాగరాజు, ఉప్పునూతల రాజు, నాంపల్లి మొగిలి, నాంపల్లి రవి, నాంపల్లి శ్రీనివాస్ (టైలర్) ట్రైనింగ్ తీసుకున్న వారందరూ లబ్ధి పొందారు.

## తెలంగాణకు ఎల్లో అలర్ట్ జారీ

**హైదరాబాద్:** తెలంగాణలోని పలు జిల్లాల్లో మంగళవారం, బుధవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మంగళవారం కొమురంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట్, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల్లో భారీ వర్షం పడే అవకాశం ఉందని ఐఎండి ప్రకటించింది. ఇక బుధవారం కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశం ఉందని తెలిపింది. మధ్య విదర్భ ప్రాంతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం ప్రస్తుతం బలహీనపడి పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉంది. దీనికి అనుబంధంగా ఉన్న ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుంచి 31 కిమీ. ఎత్తు వరకు ఆవరించి ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. కోస్తాంధ్ర, యానం పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టం నుంచి 3.1 మొదలుకుని 5.8 కిమీ. మేరకు ఉపరితల ఆవర్తనం రూపొందిందని ఐఎండి పేర్కొంది.

## అబ్దుల్లాపూర్ మెట్ నూతన తహశీల్దార్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్న సిపిఐ నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి**

అబ్దుల్లాపూర్ మెట్ మండలం తహశీల్దార్ గా నూతనంగా భాద్యతలు చేపట్టిన సుదర్శన్ రెడ్డి ని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి,పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరిసింగ్ నాయక్ లు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుల మొక్కను బహుమతిగా అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో మండల పార్టీ కార్యవర్గ సభ్యులు యేషల.నరసింహ,కేతరాజు నరసింహ,నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరదల్లో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి**

గత మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు చెరువులు కుంటలు గండ్లు పడి వరదలు వచ్చి గ్రామ గ్రామాలే నీట మునిగి చెరువులను తలపిస్తూ రాష్ట్రం మొత్తం అయిందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి అన్నారు. హయత్ నగర్ మండల సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎల్బీనగర్ నియోజకవర్గం సిపిఐ పార్టీ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి తో కలసి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ విపత్కర పరిస్థితిని గుర్తించి జాతీయ విపత్తుగా ప్రకటించి ఆర్థిక సాయం అందించాలని, రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. భారీ వర్షాల వలన రాష్ట్రంలో పంట పొలాలు ఇసుకమేటలు వేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, నేటికీ అనేక గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయని ప్రజలకు ఆహారం మంచినీరు దొరకక ఆకలితో అల్మటిస్తున్నారని, వరదల్లో ఉండడంతో అంటువ్యాధులు ప్రభలే ప్రమాదం పొంచి ఉందని, తక్షణమే వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. వరదల్లో నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవడంతో పాటు మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు పది లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని వారన్నారు. వైరస్ వ్యాప్తి చెంది అంటూ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉండడంతో ప్రభుత్వ ఆసుపత్రి లతోపాటు, ప్రత్యేక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సౌకర్యాన్ని అందుబాటులో ఉంచాలని, అలాగే రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని అన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని ఆయన ప్రజలకు సూచించారు.

# ఎస్సారెస్పీ పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





### మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

### కలెక్టర్, సీపీలతో కలిసి ప్రాజెక్టు సందర్శన

### వర్ష ప్రభావిత ప్రాంతాల స్థితిగతులపై అధికారులతో సమీక్ష

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా పెద్ద ఎత్తున మిగులు జలాలను దిగువ గోదావరిలోకి విడుదల చేస్తున్న దృష్ట్యా, పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి, బోధన్ శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి సూచించారు. ఎవరు కూడా గోదావరి నది పరిసరాల్లోకి వెళ్లవద్దని, అవాఛనీయ ఘటనలకు తావులేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ లో గల శ్రీరాంసాగర్ రిజర్వాయర్ ను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, ఇతర అధికారులతో కలిసి సందర్శించారు. డ్యామ్ సైట్ పైకి చేరుకుని, ఎగువ ప్రాంతాల నుంచి రిజర్వాయర్లోకి వచ్చి చేరుతున్న వరద ప్రవాహాన్ని, 41 ఫ్లడ్ గేట్ల ద్వారా దిగువకు వదులుతున్న మిగులు జలాలను పరిశీలించారు. ఎస్సారెస్పీలోకి మంగళవారం మధ్యాహ్నం సమయానికి 2.50 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరుతోందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం 1091.00 అడుగులు, 80.00 టీఎంసిలకు గాను, ప్రస్తుతం 1088.0 అడుగులు, 70.140 టీఎంసిల వద్ద నీరు నిలువ ఉంచుతూ, సుమారు 2.60 లక్షల క్యూసెక్కుల మిగులు జలాలను దిగువకు విడుదల చేస్తున్నామని అన్నారు. ఇందులో వరద కాలువ ద్వారా 15 వేల క్యూసెక్కులు నీరు వదులుతున్నామని, మిగతా వరద నీరు ఫ్లడ్ గేట్ల ద్వారా దిగువ గోదావరిలోకి విడుదల అవుతోందని తెలిపారు. అయితే, నీటి ప్రవాహాలను అనుక్షణం పర్యవేక్షిస్తూ, ఎక్కడ కూడా ఎవరికీ ఎలాంటి నష్టం వాటిల్లకుండా సరైన ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రాజెక్టు అధికారులకు సూచించారు. నీటి విడుదల విషయంలో నిర్లక్ష్యానికి తావిచ్చి అనవసర తప్పిదాలకు పాల్పడితే పరీవాహక ప్రాంతాలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుందని అన్నారు. అంతకుముందు ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో కలెక్టర్, సీపీలతో కలిసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వర్ష ప్రభావిత ప్రాంతాలలో నెలకొని ఉన్న పరిస్థితుల గురించి ఆయా శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### ఖరీఫ్, రబీ సీజన్లకు సమృద్ధిగా నీరు.. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.., పంటలకు సాగు నీటి విషయమై రైతుల్లో ఒకింత ఆందోళన నెలకొని ఉన్న ప్రస్తుత తరుణంలో గడిచిన మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు అన్ని జలాశయాలు, చెరువులు, కుంటలు పూర్తి స్థాయిలో నీటి నిల్వలను సంతరించుకున్నాయని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ పంటలతో పాటు, వచ్చే రబీ సీజన్ కూడా పంటలకు సమృద్ధిగా సాగు నీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతుండడంతో ఎస్సారెస్పీకి చెందిన జల విద్యుత్ కేంద్రంలో నాలుగు యూనిట్ల ద్వారా 27 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందన్నారు. అయితే ఏకధాటిగా కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలో ఎక్కడ కూడా చెరువులు, వాగులకు గండ్లు పడకుండా, ప్రజలకు ఇబ్బందులు ఎదురుకాకుండా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో పకడ్బందీ చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, అయితే ప్రజలు జలాశయాలు, చెరువుల వద్దకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

### ఎస్ ఆర్ ఎస్ పి కి వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.., ఎగువన మహారాష్ట్రలోని ప్రాజెక్టుల నుండి మిగులు జలాలను విడుదల చేసినందున ఎస్సారెస్పీకి వరద ప్రవాహం మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. సుమారు 4 లక్షల క్యూసెక్కులకు పైగా ఇన్ ఫ్లో వచ్చి చేరుతుందని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఏకధాటిగా కురిసిన వర్షాల వల్ల మరో మూడు రోజుల పాటు శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి పెద్ద ఎత్తున వరద ప్రవాహం కొనసాగనుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని దిగువ పరీవాహక ప్రాంతాలైన మెండోరా, మోర్తాడ్, ఏర్గట్ల, కమ్మర్పల్లి తదితర మండలాల పరిధిలోని గోదావరి తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హితవు పలికారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చేపల వేటకు, ఈత కోసం వెళ్లవద్దని సూచించారు. ఈ మేరకు పోలీస్, రెవెన్యూ సిబ్బందిచే నిఘాను కూడా ఏర్పాటు చేయించామని అన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో రహదారులపై నుండి నీరు ప్రవహిస్తున్న చోట వాహనాల రాకపోకలను నిలిపివేయించామని, ఇతర మార్గాల గుండా ట్రాఫిక్ డైవర్ట్ చేయించామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ వి. లావణ్య, మాజీ ఎమ్మెల్సీ అర్కల నర్సారెడ్డి, గడుగు గంగాధర్, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం సమర్ధనీయం



### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి**

అక్రమ నిర్మాణాలను కూల్చివేసి చెరువుల పరిరక్షణకు కృషి చేస్తూ హైడ్రా ను తీసుకువచ్చిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయం సమర్ధనీయమని ఆయనకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం పోశెట్టిగుడలోని లెగ్ సైడ్ బై అవివా రిసార్ట్ లో రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, మున్సిపల్ చైర్మన్ ల ఉమ్మడి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్లు పలు అంశాలను ఎమ్మెల్యేల దృష్టికి తీసుకువచ్చారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు హైడ్రా సమర్థవంతంగా పనిచేస్తుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని వాటిని తిరిగి పునరుద్ధరించాలన్నారు. ఈ ఈసీఎల్ ను పూర్తిగా రద్దు చేయాలని, మున్సిపల్ పరిధిలో అన్ని హెచ్ఎండిఏ అనుమతులకు మునిసిపల్ నుండి ఎన్ఓసి జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి వారి వాటర్ సప్లై ట్యాప్ లను మున్సిపల్ పరిధిలో గల అన్ని పాత కనెక్షన్లను రెగ్యులరైజ్ చేసి కొత్త నల్లాలను మంజూరు చేయాలని, ప్రస్తుత మున్సిపల్ జనాభాకు అనుగుణంగా సిబ్బందిని నియమించుకోవడానికి అనుమతులు ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్లు ఎమ్మెల్యేలు దృష్టికి తీసుకెళ్లగా పై విషయాలను సీఎం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రాష్ట్ర రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రెడ్డి, బడంగ్పేట్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కొలను సుష్మ మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ స్రవంతి, షాద్నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్, ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరికి 108 వాహనం ఏర్పాటు చేయండి

### తిరుమలగిరిలో రోడ్డు ప్రమాదం

**టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి**




తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని వెంగపాలెం మోరి దగ్గర తిరుమలగిరి నుండి రామారం **TS** 27 1226 స్పెండర్ బండి పై వెళ్తున్న దుంబాల లక్ష్మారెడ్డి (65) ఒక్కసారిగా కుక్కలు అడ్డు రావడంతో బైకు అదుపు తప్పి క్రింద పడడంతో తలకు బలమైన గాయం కావడం తో స్పృహ తప్పిపోయాడు. ఇంతలో వాహన దారులు గమనించి 108 సమాచారం అందించారు. 30 నిముషాలకు 108 వాహనం ఆలస్యంగా వచ్చింది. వెంటనే జనగామ ఏరియా హాస్పిటల్ కు తరలించారు. తిరుమలగిరికి 108 వాహనం ఏర్పాటు చేయాలనీ వాహనదారులు మరియు ప్రజలు కోరుతున్నారు. 108 వాహనం అర్వపల్లి నుండి రావడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే 108 వాహనం ఏర్పాటు చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.

# రేపిస్టులకు ఉరే సరి

### సామూహిక అత్యాచారం కేసుల్లోనూ మరణ శిక్ష విధించాలంటున్న బెంగాల్ బిల్లు

### ఇతర రాష్ట్రాల్లో మహిళలపై దారుణాల నేరాల సంగతి ఏమిటి?

### మహిళా రక్షణ చట్టాలను సమర్థంగా అమలు చేయలేని అగ్ర నేతలు రాజీనామా చేయాలని డిమాండ్

కోల్‌కతా: కోల్‌కతా ఆర్‌జి కర్ ఆసుపత్రిలో 31 ఏళ్ల డాక్టర్‌పై హత్యాచారం ఘటనపై పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో బెంగాల్‌కు సంబంధించినంత వరకు క్రిమినల్ కోడ్, భారతీయ న్యాయ సంహితలోని కొన్ని నిబంధనలను సవరించేందుకు 'అపరాజిత' బిల్లును పశ్చి మ బెంగాల్ శాసనసభ మంగళవారం ఆమోదించింది. అత్యాచారం, బాలలపై వేధింపులకు శిక్షలను ఆ సవరణలు మరింత కఠినాత్మకం చేస్తాయి. కేంద్రం కొత్తగా ప్రవేశపెట్టిన భారతీయ న్యా య సంహిత (బిఎన్ఎస్)లో పలు సెక్షన్లను సవరించడం ఆ బిల్లు లక్ష్యం. బిఎన్ఎస్‌లోని సెక్షన్ 64 ప్రకారం, అత్యాచార నేరానికి నిర్ధారిత దోషి కి పదేళ్లకు తక్కువ కాకుండా కఠిన కారాగార శిక్ష విధిస్తారు. దానిని యావజ్జీవ కారాగార శిక్షగా పొడిగించవచ్చు. బెంగాల్ చట్టం దానిని మారుస్తున్నది. జైలు శిక్షను 'ఆ వ్యక్తి జీవితాంతం వర కు కొనసాగుతుంది, జరిమానా కూడా పడుతుం ది. లేదా మరణశిక్ష విధించవచ్చు'. బాధితురాలి వైద్య ఖర్చులు, పునరావాస ఖర్చులు భరించగలిగే విధంగా ఆ జరిమానా ఉంటుంది. అత్యాచా రం బాధితురాలి మరణానికి లేదా 'కోమా దశకు' దారి తీసినట్లయితే నిర్ధారిత దోషికి జరిమానా విధిస్తున్న బిఎన్ఎస్ సెక్షన్ 66ను సవరించాలని అపరాజిత బిల్లు కోరుతున్నది, అటువంటి నేరానికి 20ఏళ్ల జైలు శిక్ష, యావజ్జీవ కారాగార శిక్ష, మరణ శిక్ష విధించాలని కేంద్ర చట్టం నిర్దేశిస్తుండగా బెంగాల్ బిల్లు సదరు దోషికి మరణ శిక్ష మాత్రమే విధించాలని సూచిస్తోంది. సామూహిక అత్యాచారం కేసులకు సంబంధించిన బిఎన్ఎస్ సెక్షన్ 70ని సవరిస్తున్న బెంగాల్ చట్టం 20 ఏళ్ల జైలు శిక్ష ఆప్షన్‌కు స్వస్తి పలికి, యావజ్జీవ కారాగార శిక్ష, మరణ శిక్షను నిర్దేశిస్తున్నది. తృణమూ ల్ కాంగ్రెస్ (టిఎంసి) ఆ చట్టాన్ని ప్రవేశపెట్టినప్పుడు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర స్థాయిలో కొన్ని వ్యాఖ్యలు చేశారు.





## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### డాక్టర్ కమల్ కిషోర్, డాక్టర్ సురేష్



**టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద, కడారిగూడెం గ్రామాల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉడటంతో ఆరోగ్య ఉప కేంద్రం1,2 ఆద్వర్యంలో మంగళవారం ఇల్లంద గ్రామంలోని దుబ్బగూడెం, కడారిగూడెం గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మందికి ఓపి చూడగా, అందులో పలువురికి రక్త నమూనాలు సేకరించి, వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, డాక్టర్ కమల్ కిషోర్, కార్యదర్శి రామారావు, ఏఎన్ఎం లు సరోజ, రమాదేవి, హెల్త్ అసిస్టెంట్ ప్రేమ్ ప్రసాద్, ఆశ కార్యకర్తలు అన్నపూర్ణ, సువర్ణ, రాధిక గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఆదుకుంటాం.. అండగా ఉంటాం..



### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






**టైమ్స్ ఆఫ్ వార్త -మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
భారీ వర్షాల కారణంగా వరద నష్టంపై మహబూబాబాద్ జిల్లా అధికారులతో కలెక్టరేట్ స మావేశ మందిరంలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎడతెరిపి లేని వర్షాలు వరద బీభత్సం తీవ్ర నష్టం మిగిల్చిందని ప్రధాని నరేంద్ర మోదీ ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి రాష్ట్రానికి తక్షణ సహాయము అందించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ భూములు కుంటలు చెరువులను య ధేచ్ఛగా కబ్జా చేసిన భూ కబ్జాదారుల పై చర్యలు తీసుకుంటామని అన్నారు.జల ప్రలయంలో మృతి చెందిన ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల పరిహారం అందిస్తామన్నారు. మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం ఆకేరు వాగులో మృతి చెందిన తండ్రి కూతురు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు.వరద ప్రవాహంలో సర్వం కోల్పోయిన మూడు తండాలకు చెందిన ప్రజలకు సురక్షిత ప్రాంతంలో ఒకే చోట కాలనీ రూపంలో ఇల్లు నిర్మిస్థామన్నారు. వరదల్లో మృతి చెందిన పశువులకు 50 వేల రూపాయలు. మేకలు... గొర్రెలకు నష్టపరిహారం అందిస్తామని వివరించారు. వరద ప్రవాహంలో 30 వేల ఎకరాలలో పంటల నష్టం జరిగిందని ప్రతి ఎకరాకు పదివేల రూపాయల పంట పరిహారం అందిస్తామ న్నారు. ధ్వంసమైన రహదారులు ఇల్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో హైడ్రా తరహా ప్రక్రియను మహ బూబాబాద్ లో కూడా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,సీతక్క, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్, ప్రభుత్వ సలహా దారు వేం నరేందర్ రెడ్డి, వివిధ నియోజిక వర్గాల శాసన సభ్యులు డాక్టర్ మురళీ నాయక్, కేఆర్ నాగరాజు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## వరద బాధితులకు


## ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ చేయూత



**టైమ్స్ఆఫ్ వార్త-ఖమ్మం:**

ఖమ్మం జిల్లా వరద బాధితులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆపన్న హస్తం అందిస్తూ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఆహారాన్ని బాధితులకు అందజేశారు. పలు కాలనీలు పూర్తిగా నీటితో ఉండి, వరదలతో ఇండ్లన్ని మునిగిపోయాయి. కరెంట్ లేక, ఫోన్లు లేక, పెద్దలు, పిల్లలు బిక్కుబిక్కుమంటూ దీనంగా గడుపుతున్నారు. చీకట్లో నిటమునిగిన ఇండ్లలో ఉంటూ మహిళలు, పిల్లలు నరకయాతన పడ్డారు. ఈ కార్యక్రమంలో సురేష్ కళ్యాణి, లక్ష్మణ్, శ్రావణ్, సందీప్ ప్రకాష్, బుల్లెట్ శీను, ఆకాష్, సతీష్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుద్ధ్యం



(మొదటి పేజీ తరువాయి)..

కొనసాగించే వాహనదారులు బాటసారులు ఇబ్బందులు పడుతున్నారని,ఇక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించాలని జిహెచ్ఎంసి సిబ్బందిని అడిగితే చెత్తను తరలించే బండ్లు లేవంటూ సమాధానం చెబుతున్నారని ఓ కాలనీ వాసి వాపోయారు.గత మూడు నాలుగు రోజులుగా విరామం లేకుండా కురుస్తున్న వర్షాలకు సమస్య మరింత తీవ్రతరం అయిందని జిహెచ్ఎంసి అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని శుభోదయ కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తెలంగాణ విద్యాకమిషన్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)..



విద్యను అందించాలని తెలిపారు. పాఠశాలలపై కేంద్రీకరించాలనీ, నాణ్యమైన విద్యను అందించాలని పేర్కొన్నారు. ఉన్నత విద్యలో అప్రెంటీస్‌షిప్, ఉపాధి అవకాశాలు పెంపొందించేలా విధానాలుండాలని తెలిపారు. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు విద్యార్థుల్లో నైపుణ్యం కొరత ఉందనీ, దాన్ని అధిగమించాలనీ, గ్లోబల్ సిటిజెన్లుగా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యా సంబంధమైన ఇతర అంశాలనూ పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యావేత్తలు, తల్లిదండ్రులు, విద్యార్థులు, నిపుణులతో కమిషన్ సంప్రదించి సిఫారసులను రూపొందించాలని కోరారు. విద్యాశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులను డిప్యూటేషన్/ఓడీపై తీసుకుని వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

# రాష్ట్రమంతా హైడ్రా

(మొదటి పేజీ తరువాయి)..

ఆకేరు వాగు ప్రవాహంపై శాస్త్రీయ సర్వే చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆకేరు వాగు పొంగడంతో ప్రతి సారి తాము ముంపు బారిన పడుతున్నామని సీతారాం తండా వాసులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఆకేరు ప్రవాహంపై శాస్త్రీయంగా అంచనా వేసి నూతన వంతెన నిర్మిస్తామని, నీటిని సమీపంలోని చెరువులు, కుంటలకు మళ్లించే ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆకేరు వాగు వరదతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున పరిహారం అందజేస్తామన్నారు. ఆకేరు వాగు ప్రవాహ ఉధృతి ఎలా ఉంటుంది.. గతంలో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకున్నాయా? అని ముఖ్యమంత్రి స్థానికులను ప్రశ్నించారు. ప్రతిసారి వాగు పొంగడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని, రహదారి గతంలోనూ తెగిందని స్థానికుడు జర్పుల లక్ష్మణ్ ముఖ్యమంత్రికి తెలిపారు. సీతారాం తండాలో ఇండ్లు మునిగిన వారిని సీఎం ఓదార్చి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాము తీవ్రంగా నష్టపోయామని, ఆకేరు వాగు పొంగిన ప్రతిసారి తమ తండాతో సమీపంలోని మరో రెండు తండాలకు నిద్ర ఉండడం లేదని, తమను రక్షించాలని ముఖ్యమంత్రిని తండా వాసులు కోరారు.. ఆకేరు వాగు పొంగి ఇండ్లలోని పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డులు, సర్టిఫికెట్స్ తడిచిపోయినందున ఒకే ఎఫ్ఐఆర్ దాఖలు చేసి అందరికీ నూతన కార్డులు, సర్టిఫికెట్స్, పాసు పుస్తకాలు మంజూరయ్యేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.
పోలీసు, అధికారులకు

### రెవెన్యూ సిబ్బందికి అభినందనలు

గతంలో ఎన్నడూ లేనంతగా మహబూబాబాద్ జిల్లాలో వర్షపాతం నమోదైనా ముందస్తు జాగ్రత్తలు చేపట్టడంతో ప్రాణ, ఆస్తి నష్టాలు తగ్గించగలిగామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో చోటు చేసుకున్న పంట, ఆస్తి నష్టాలపై ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి తిలకించారు. అనంతరం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. జిల్లాలో సుమారు 30 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని%ొ%. ఎకరాకు రూ.పది వేల చొప్పున పంట నష్ట పరిహారం చెల్లిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. జిల్లాలో ముంపు బారిన పడిన 680 మందిని సహాయక శిబిరాలకు తరలించామని సీఎం చెప్పారు. సీతారాం తండాలో వరద సమయంలో ప్రజలకు అండగా నిలిచిన ఎస్సై నగేష్ కి అభినందనలు తెలిపారు. జిల్లాలో విపత్తు సమయంలో సత్వరం స్పందించిన పోలీసు, రెవెన్యూ సిబ్బందిని ముఖ్యమంత్రి



అభినందించారు. జిల్లాల్లో విపత్తుల సమయంలో ఏం జరిగింది.. ఆ సమస్యను ఎలా అధిగమించారు%ొ% ఎలా సహాయక చర్యలు తీసుకున్నారనే దానిపై బ్లూబుక్ రూపొందించుకోవాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి సూచించారు.

### ఏనాడైనా బాధితులను పరామర్శించారా..?

పదేండ్లపాటు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఏనాడైనా వరద, ప్రమాద బాధితులను పరామర్శించారా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. వరద బాధితుల వద్దకు ఏనాడూ కేసీఆర్ వెళ్లలేదని, సొంత నియోజవకర్గం మాసాయిపేటలో రైలు ప్రమాదంతో చిన్నారులు చనిపోయినా, హైదరాబాద్ ఓఆర్ఆర్ లో పశు వైద్యురాలు లైంగికదాడికి, హత్యకు గురైతే కనీసం వాళ్ల కుటుంబ సభ్యులను కేసీఆర్ పరామర్శించలేదని ముఖ్యమంత్రి మండిపడ్డారు. అమెరికాలో ఎంజాయ్ చేస్తున్న కేటీఆర్ క్షేత్రంలో ఉండి సహాయక చర్యలు చేపడుతున్న మంత్రులపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేండ్లలో దోచుకున్న రూ.లక్ష కోట్ల నిధుల్లో రూ.వెయ్యి కోట్లో%ొ% రూ. రెండు వేల కోట్లో సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఇవ్వాలని కేసీఆర్ కుటుంబానికి ముఖ్యమంత్రి సూచించారు. సమీక్షలో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు మురళీ నాయక్, రామచంద్ర నాయక్, యశస్వినీ రెడ్డి, గండ్ర సత్యానారాయణరావు, నాగరాజు, కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, అధికారులు పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్‌కు విరాళాలు

%వరద సహాయక చర్యలు చేపట్టేందుకు గానూ ముఖ్యమంత్రి ఉపశమన నిధి (సీఎంఆర్ఎఫ్) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ ఒక రోజు మూల వేతనం రూ.135 కోట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెక్ రూపంలో అందజేశారు. వారికి ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. మహబూబాబాద్ కు చెందిన పదో తరగతి విద్యార్థిని ముత్యాల సాయి సింధు రాష్ట్రంలో వరద సహాయక చర్యలకు తాను దాచుకున్న రూ.3 వేలను ముఖ్యమంత్రికి అందజేశారు.

# ప్రతిపక్షంపై దాడి ప్రజాపాలనా?

(మొదటి పేజీ తరువాయి)..

నిత్యావసరాలు పంపిస్తామని చెప్పారు. కష్టాల్లో ఉన్న ప్రజలను పరామర్శించేందుకు వచ్చిన బీఆర్ఎస్ బృందంపై దాడులు చేయడం ఏమిటని నిలదీశారు. తమపై దాడిచేసిన కాంగ్రెస్ గూండాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా వరద బాధితులకు సహాయం అందించడానికి, ప్రభుత్వ చర్యలను పరిశీలించడానికి, ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీయానికి ఇక్కడికి వచ్చామని తెలిపారు. సీఎం వచ్చి తమను అదుకుంటారనుకుంటే కనీసం తమ బాధను కూడా వినలేదని బాధితులు వాపోయారని పేర్కొన్నారు తమ హయాంలో మైకల ద్వారా ముందస్తుగా అలర్ట్ చేయడం, యంత్రాంగం సహాయ సహకారాలు అందించడంతో ఇంత నష్ట జరుగలేదని, ఇప్పుడు అలాంటి ప్రయత్నమేదీ జరగలేదని ప్రజలు చెప్పారని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి మోకాలికి, బోడిగుండుకు లింక్ పెట్టి పిచ్చి మాటలు మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెద్దఎత్తున వర్షాలు పడబో తున్నాయని వాతావరణశాఖ హెచ్చరించినా ప్రభుత్వం ముందుస్తు చర్యలు తీసుకోకపోవ డం వల్లే ప్రాణ, ఆస్తినష్టం భారీగా జరిగిందని చెప్పారు. అనేక ఇండ్లు పూర్తిగా నీటమునిగి రూ. దాదాపు రూ. 10 లక్షల వరకు ఆస్తినష్టం సంభవించిందని తెలిపారు. ఇంటి డాక్యుమెంట్లు, సర్టిఫికెట్లు, బియ్యం, నిత్యావసర వస్తువులు తడిసిపోయాయని కన్నీరుమున్నీరు అవుతున్నారని, కష్టపడి సంపాదించుకున్న బంగారం సైతం కొట్టుకుపోయిందని కన్నీరు పెట్టుకున్నారని తెలిపారు. పూర్తిగా ఇండ్లు మునిగిన బాధితులకు రూ.10 వేల సాయం ఏమూలకూ సరిపోదని, రూ.2 లక్షల తక్షణసాయం అందించాలని డిమాండ్ చేశారు.
వర్షాల మృతుల సంఖ్యను కూడా ప్రభుత్వం తగ్గించాలని చూస్తున్నదని, రాష్ట్రవ్యాప్తంగా 30 మంది చనిపోతే, 16 మంది మాత్రమే చనిపోయారని చెప్తున్నదని హరీశ్‌రావు మండిపడ్డారు. ఒక్క ఖమ్మం జిల్లాలోనే తొమ్మిదిమంది చనిపోయారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చనిపోయిన వారి పేర్లను మీడియా ఎదుట హరీశ్‌రావు చదివి వినిపించారు. పాలమూరు ఎత్తిపోతల మునిగిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. సాగర్ కెనాల్ రెండు చోట్ల తెగిపోవడానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, ప్రభుత్వం సకాలంలో స్పందించి ఎస్కేప్ కెనాల్‌ను ఓపెన్ చేసి ఉంటే సాగర్ కాలువ తెగి ఉండకపోయేదని చెప్పారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేసినట్టుగా పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, చాలాచోట్ల పొలంలో ఇసుక మేటలు వేశాయని, వారికి రూ.50 వేలు ఆర్థికసాయం అందించాలని డిమాండ్ చేశారు. నాడు కేసీఆర్ బాగా ఆదుకున్నారని, సాయంచేశారని, వందల మంది ప్రజలు తమ పర్యటనలో చెప్పినట్టు పేర్కొన్నారు.

### దాడులు చేయడమే ప్రజాపాలనా?

కలెక్టరేట్‌లో జరిగిన రివ్యూ మీటింగ్‌లో ముఖ్యమంత్రి సహా ముగ్గురు జిల్లా మంత్రులు, ఇద్దరు బయటి మంత్రులు ఉపన్యాసాలు కొట్టారు తప్ప సాయం అందించే ప్రణాళిక గురించి మాట్లాడారా? అని హరీశ్‌రావు నిలదీశారు. అది ప్రతిపక్షాలను తిట్టడంతోనే సరిపోయిందని విమర్శించారు. ఇక్కడి ముగ్గురు మంత్రులు ఫెయిల్ అవడంతోనే సీఎం వచ్చారని చెప్పారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఓ అమ్మాయి మీద దాడి చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఇదా కాంగ్రెస్ పాలన, దాడులు చేయడమే ప్రజాపాలనా? అని ప్రశ్నించారు. పిచ్చి చర్యలకు, పిచ్చి చేష్టలకు దాడులకు బెదిరిపోబోమని, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో తలపెట్టిన రిటైనింగ్ వాల్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలో పువ్వాడ అజయ్ 3 వేల మందికి, ఎంపీ రవించంద్ర 3 వేల మందికి, పాలేరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి కూడా వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఫెయిలైనా ప్రాణాలకు తెగించి పలువురి ప్రాణాలు రక్షించిన ఏడుగురిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

### చిల్లరవేషాలు మానుకో రేవంత్: జగదీశ్‌రెడ్డి

దాడులతో ప్రజల చైతన్యాన్ని అణచివేయలేరని, చిల్లర వేషాలు మానుకోవాలని రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి హితవుపలికారు. పువ్వాడ కారుపై, తమపై కూడా దాడులకు యత్నించారని, రౌడీయిజం, గూండాయిజంతో తమను అణచివేయలేరని స్పష్టంచేశారు. సాయం విషయాన్ని పక్కదారి పట్టించడానికి దాడులు చేయిస్తున్నారని, ప్రతిపక్ష బృందంపై దాడియత్నం పిరికితనాన్ని నిదర్శనమని మండిపడ్డారు. నీతులు చెప్పే తుమ్మల నాగేశ్వర్‌రావు ఈ దాడిపై స్పందించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తను కాన్వాయ్ ముందుకు తోసి చంపేప్రయత్నం చేశారని, ఆ గూండాలను వెంటనే అరెస్టు చేయాలని కోరారు. ఇందులో పోలీసులు పాత్రపై విచారణ జరపాలి.